# ఆటవిక సమాజంలో అతివకు పోక్సో రక్షణ కవచం?!

వీధిలో ఆడుకుంటున్న 12 ఏండ్ల బాలికను తినుబండారాలు ఇస్తానని నమ్మించి తన ఇంటిలోకి తీసుకెళ్లి తలుపులు వేశాడో 39 ఏండ్ల నిందిత రాక్షసుడు. ఆమె ఛాతీని ఒత్తడంతో పాటు బట్టలు తొలగించే ప్రయత్నం కూడా చేశాడు. భయపడిన బాలిక అరవటంతో నిందితున్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మహారాష్ట్రాలో జరిగిన ఈ కేసును దిగువ కోర్టు పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్) చట్టం ప్రకారం 3 ఏండ్ల జైలుశిక్ష వేసింది. ఈ కేసులో హైకోర్టు నాగపూర్ ఏకసభ్య బెంచ్ తీర్పును ఇస్తూ, దుస్తులపై నుంచి బాలిక ఒంటిని తాకితే నేరం కాదని, బాలిక చర్మానికి నిందితుని చర్మం తాకితేనే పోక్సో చట్టం వర్తిస్తుందనే కొత్త భాష్యం ఇస్తూ దేశాన్ని నిర్ఘాంతపరిచింది. విస్తుబోయే ఈ తీర్పును ఇస్తూ, దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుతో విభేదించి ఏడాది శిక్ష మాత్రమే ఖరారు చేసింది. తాకకూడని చోట తాకడం జరగలేదని, చర్మంతో చర్మం రాసుకోవడం, అత్యాచారానికి పాల్పడడం, ప్రైవేటు భాగాలను తాకడం, శారీరకంగా వేధించడం లాంటివి మాత్రమే పోక్సో చట్టపరిధిలోకి వస్తాయని తీర్పు ఇవ్వడం సర్వత్రా ఆశ్చర్యానికి దారి తీసింది. ముంబాయ్ హైకోర్టు తీర్పు బాలికల పరిరక్షణ చట్టాన్ని తూట్లు పొడిచేదిగా ఉందని సుప్రీం కోర్టు స్టే విధించడంతో ఈ కేసులో తాత్కాలిక ఉపశమనం కలిగించినట్లు అయ్యింది. ఈ ఘటనలో దుస్తుల పైనుంచి వక్షోజాల్ని తాకడంలో నిందితుడి అసలు ఉద్దేశ్యం లైంగిక దాడే అవుతుందన్న విషయం అందరూ అంగీకరించినా హైకోర్టుకు మాత్రం అలా అనిపించక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

**అసాధారణ తీర్పులు:**

15 జనవరి 2021న కేసులో హైకోర్టు న్యాయమూర్తి మరో తీర్పును ఇవ్వడం చర్చనీయాంశం అయ్యింది. 50 ఏండ్ల లిబ్సన్ కుజూర్ అనే వ్యక్తి 5 ఏండ్ల బాలిక ముందు ప్యాంటు జిప్ విప్పడం, చిన్నారి చేయి పట్టుకోవడం, పక్కన పడుకోవాలని బలవంతం చేయడం చూసిన తల్లి పోలీసులకు పిర్యాదు చేసింది. పోలీసులు పోక్సో చట్టంతో కేసు నమోదు చేయగా విచారించిన సెషన్స్ కోర్టు కుజూర్‌కు 5 ఏండ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 25,000/- జరిమానా విధించింది. ఈ కేసులో ముంబాయ్ హైకోర్టు నాగపూర్ ఏకసభ్య బెంచ్ విచారించిన జస్టిస్ తీర్పును ఇస్తూ మైనర్ బాలిక ముందు నిందితుడు ప్యాంట్ జిప్పు విప్పడం, బాలిక చేయి పట్టుకోవడం లైంగిక దాడి కాదని, పోక్సో చట్టం కిందికి రాదని కేసును కొట్టి వేయడం జరిగింది. అప్పటికే 5 నెలల జైలు శిక్షను అనుభవించిన కుజూర్‌ను వెంటనే విడుదల చేయాలని తీర్పును ఇచ్చింది. ఈ రెండు తీర్పులు వికృతమైనవే కాకుండా లోపభూయిష్టంగా ఉన్నాయని మాజీ ప్రధాన న్యాయమూర్తులు కూడా విమర్శించే స్థాయికి కూడా చేరడం విచారకరం.

**సంచలన తీర్పులు:**

25 ఏండ్ల వివాహిత నిందితుడు 16 ఏండ్ల బాలికను రేప్ చేసి గర్భవతిని చేసిన కేసులో ముంబాయ్ పోక్సో కోర్టు మరో సంచలన తీర్పును ఇవ్వడం జరిగింది. బాలిక కుటుంబానికి పరిచయస్తుడైన వివాహిత నిందితుడు పెళ్ళి చేసుకుంటానని నమ్మించి లైంగిక సంబంధం నెరపడంతో బాలిక గర్భం దాల్చింది. బాలిక తల్లితండ్రులు రేప్ కేసు నమోదు చేయగా కేసును ముంబాయ్ పోక్సో కోర్టు విచారించింది. బాలిక 18 ఏండ్ల వయసుకు రాగానే వివాహం చేసుకుంటానని, తన మతం బహుభార్యాత్వానికి అంగీకరిస్తుందని అతని తరపు న్యాయవాది వాదించారు. అతడిని పెళ్ళి చేసుకోవడానికి తన కూతురు ఇష్టపడుతోందని బాలిక తల్లి అఫిడవిట్ సమర్పించింది. ఈ కేసును విచారించిన అనంతరం నిందితుడికి బెయిల్ మంజూరు చేయడం కూడా చర్చనీయాంశం అయ్యింది.

**ఆటవిక పురుష సమాజం:**

మహిళలకే రక్షణ కరువైన ఈ ఆటవిక సమాజంలో పొంచివున్న మృగాళ్ళు నరరూప రాక్షసుల్లా పేట్రేగి పోతూ, అత్యాచార హత్యలకు కూడా వెనుకాడడం లేదు. ఆధునిక అనాగరిక సమాజంలో చిన్నారులను కూడా వదలకుండా అత్యాచారాలకు పాల్పడే నీచులు మన మధ్యలోనే ఉండడం దురదృష్టకరం. చర్మంతో చర్మం తగిలితేనే లైంగిక నేరం అవుతుందని, మైనర్ బాలిక ముందు పురుషుడు ప్యాంట్ జిప్పు విప్పడంతో పాటు చేయి పట్టుకొని పక్కన పడుకోవాలని ఒత్తిడి తేవడం కూడా లైంగిక దాడి కాదని కొత్త నిర్వచనాలు ఇవ్వడంతో పోక్సో చట్టానికి తూట్లు పొడిచినట్లు అయ్యింది. ఇలాంటి అశ్లీల అత్యాచార నిందితుల కేసులో చట్టాలకు కొత్త నిర్వచనాలు ఇస్తూ, నేరప్రవృత్తిని ప్రోత్సహించేలా తీర్పులు ఇవ్వడం అసంబద్ధంగా తోస్తున్నది. ఇలాంటి రాక్షస మృగాళ్ళ మదాన్ని కఠిన శిక్షలతో అణచవలసిందే అని సామాన్యుల అభిప్రాయ పడుతున్నారు. సభ్యసమాజంలో స్త్రీలో అమ్మను దర్శించి, చిన్నారుల చిరునవ్వుల్లో కూతురు/సోదరీమనులను చూసే నవసాంస్కృతిక సమాజం రావాలి. మహిళలను మహాశక్తి రూపాలుగా భావింటి గౌరవించాలి.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# కరెంటు బిల్లులు చెల్లించవద్దని చెప్తున్నావ్ కేటీఆర్

## – తెలంగాణ ప్రజల తీర్పును మరిచారా...
## – కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, జజనవరి 29:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల కేంద్రంలో పెద్దమునగాల గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ...మాజీ మంత్రి టిఆర్ఎస్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ ప్రజలు ఎవరు కరెంట్ బిల్లులు చెల్లించవద్దని చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాచరిక, దొరల ప్రజాపాలన చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజల సొమ్మును దోచుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ ను ఓడించి తగిన బుద్ధి చెప్పిందన్నారు.

తెలంగాణలో రాచరికపు పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండు అమలు చేశారన్నారు. మిగిలిన నాలుగు గ్యారంటీలు కూడా త్వరలో అమలు చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోనే పార్టీ అని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రాష్ట్రంలోని ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలు కాలేదు అన్నారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూములు మూడు నియోజకవర్గాలు తప్ప మిగతా నియోజక వర్గాలలో ఎందుకు నిర్మించలేదన్నారు. దళితులకు దళిత బందు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఒక్క హుజురాబాద్ నియోజకవర్గంలో ఎలక్షన్లలో భాగంగా మాత్రమే ఇచ్చారన్నారు అయినా కూడా ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మలేదని, తిరస్కరించారని చెప్పారు. మిగతా 118 నియోజకవర్గాలలో ఎక్కడ కూడా దళిత బందు ఇవ్వకుండా దళితులను మోసం చేశారన్నారు. బీసీ బందు అని చెప్పి రాష్ట్రంలో 60శాతం ఉన్న బీసీలకు 10శాతం కూడా ఇవ్వలేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి రాష్ట్రంలో ఉన్న భూమిని ధరణి పేరుతో తన బినామీల పేర్లపై చేర్చుకొని రాష్ట్రంలో ఉన్న భూమిని దోచుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నుండి మొదలుకొని మంత్రులు ముఖ్యమంత్రితో సహా రాష్ట్రాన్ని దోచుకున్నారు తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగస్తులను కొత్త కొత్త జీవోలు తయారుచేసి వారిని కూడా ఇబ్బందులకు గురి చేశారన్నారు. రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగస్తులతో ప్రభుత్వాన్ని నడుపుకుంటూ రాష్ట్ర సంపదను దోచుకున్నారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి ఓర్వలేక ఏడుస్తున్నావ్ తప్ప.. కేటీఆర్ నువ్వు చేసింది ఏమీ లేదని తెలిపారు.

# ఫిబ్రవరి రెండోవారంలో అనంతపురంలో “సిద్ధం” సభ : మంత్రి పెద్దిరెడ్డి



తిరుపతి, జనవరి 29:వచ్చే ఎన్నికలకు పార్టీ వర్గాలను సన్నద్ధం చేసే నిమిత్తం నిర్వహించే సిద్ధం సభల పరంపరలో భాగంగా రాయలసీమ ప్రాంతానికి సంబందించిన సభను ఫిబ్రవరి రెండో వారంలో అనంతపురంలో నిర్వహించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈరోజు తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన తిరుపతిలో సన్నాహక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, మంత్రులు ఉష శ్రీచరణ్, ఆర్కే రోజా, రాయలసీమలో 7 పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు, ఇంచార్జీల ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొన్నారు.

సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమలో 7 పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు, ఇంచార్జీలతో సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను తెలుసుకున్నామని చెప్పారు. ముందుగా అనుమతి తీసుకున్న ముగ్గురు తప్ప అనంతపురం, హిందూపురం, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల లోక్ సభ నియోజకవర్గాలను సంబంధించిన ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు అందరూ పాల్గొన్నారని తెలిపారు.

అనంతపురంలో ఫిబ్రవరి రెండో వారంలో నిర్వహించ తలపెట్టిన సిద్ధం సభకు ఐదు లక్షలకు పైగా జన సమీకరణ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా మూడు ఎమ్మెల్యే నియోజకవర్గాలను కూడా ఈసారి కైవసం చేసుకునేలా రాయలసీమలో కృషి చేస్తున్నామన్నారు. సత్యవేడు శాసనసభ్యుడు ఆదిమూలం తనపై చేసిన విమర్శల గురించి ప్రశ్నించగా.. ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని జవాబిచ్చారు. నేనెలాంటి వాడినో ప్రజలందరికీ తెలుసునని అన్నారు.

## షర్మిల వేషం కాంగ్రెస్ ది – స్క్రిప్ట్ చంద్రబాబు ది మంత్రి రోజా

రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్ పార్టీ లో చేరి రాష్ట్ర అధ్యక్షురాలు అయిన వై ఎస్ షర్మిల వేషం కాంగ్రెస్ పార్టీ దే అయినా స్క్రిప్ట్ మాత్రం చంద్రబాబు దే అని స్పష్టం అవుతోందని రాష్ట్ర మంత్రి ఆర్ కే రోజా అన్నారు. ఈ రోజు తిరుపతి లో జరిగిన రాయలసీమలో నిర్వహింప తలపెట్టిన సిద్ధం సభ సన్నాహక సమావేశం లో పాల్గొనడానికి వచ్చిన ఆమె మీడియా తో మాట్లాడుతూ వైఎస్సార్ కుమార్తె అయిన షర్మిల తెలంగాణ లో పార్టీ పెట్టి యాత్రలు చేస్తున్నప్పుడు కొంత జాలి ఉండేదని, ఆ పార్టీ ని తెలుగు రాష్ట్రాన్ని విభజించిన, వైఎస్సార్ కుటుంబాన్ని ఇబ్బందుల పాలు చేసిన కాంగ్రెస్ పార్టీ లో విలీనం చేసి ఆ పార్టీ నాయకురాలుగా వచ్చి మాట్లాడుతున్న మాటలకు అర్థం లేకుండా పోయిందన్నారు. ఒక విధంగా ఆమె నాలుగో కృష్ణుడు వంటి వారన్నారు..ఆమె వేషం మాత్రమే కాంగ్రెస్ పార్టీ దని మాట్లాడే మాటలన్నీ చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ లో ఉన్నవేనని అన్నారు

ఇక చంద్రభాబు తన హయాంలో ఎం చేసానో చెప్పుకోలేక మతి తప్పి మాట్లాడుతున్నారాణి రోజా విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన ఆయన తన గురించి మాట్లాడుతుండడం సిగ్గుచేటని అంటూ 10 ఏళ్లలో నేను ఒక్క రూపాయి తీసుకోలేదని అన్నారు. జగన్ గురించి విమర్శలు గుప్పిస్తున్న వారందరూ పక్క రాష్ట్రాల్లో కాపురాలు చేసుకునే వారు పండక్కి ఇంటికి వచ్చే అల్లుళ్ళ లాగా వచ్చి మాట్లాడుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. తాను ఒంగోలు నుంచి పోటీ చేస్తానని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, నా నియోజకవర్గం వదిలి ఎక్కడికీ పోవాల్సిన అవసరం లేదన్నారు. .మంత్రి పెద్దిరెడ్డి గురించి ఎం ఎల్ ఏ ఆదిమూలం మాటలాడిన మాటలు బాధ పెట్టాయని అంటూ ..వాస్తవానికి ఆయన్ను గెలిపించింది పెద్దిరెడ్డి అయితే ఆయన పైనే కక్ష సాధింపు గా మాట్లాడారని వ్యాఖ్యానించారు. ఆదిమూలం రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్టేనని అన్నారు. . సీట్లు కోల్పోయిన వారికి తప్పక న్యాయం జరుగుతుందని అన్నారు

# 2023 ఏప్రిల్-డిసెంబర్ కాలంలో అత్యధిక మూలధన వ్యయ రికార్డ్ సాధించిన రైల్వేలు

న్యూఢిల్లీ, జనవరి 29:2023-24 ఆర్థిక సంవత్సరంలో మొదటి తొమ్మిది నెలల్లో (2023 ఏప్రిల్-డిసెంబర్ కాలంలో), భారతీయ రైల్వేలు సుమారు 75% మూలధన వ్యయం (క్యాపెక్స్) చేశాయి. ఇది అత్యధిక వినియోగ స్థాయి. 2023 ఏప్రిల్-డిసెంబర్ కాలంలో (9 నెలల్లో) రైల్వేలు రూ. 1,95,929.97 కోట్లు ఖర్చు చేశాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రైల్వేల కోసం కేటాయించిన మొత్తం పెట్టుబడుల్లో (రూ. 2.62 లక్షల కోట్లు) ఇది దాదాపు 75%.

2022లోని ఇదే కాలంలో రైల్వేలు రూ. 1,46,248.73 కోట్లు ఖర్చు చేశాయి. ఆ సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్యాపెక్స్ వినియోగం దాదాపు 33% పెరిగింది.

కొత్త రైలు మార్గాలు నిర్మించడం, రెండు వరుసల ఏర్పాటు, గేజ్ మార్పిడి, ప్రయాణీకుల సౌకర్యాలు మెరుగుపరచడం వంటి వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోకి ఈ పెట్టుబడులు వెళ్లాయి. రైల్వేలో ప్రయాణికుల భద్రత అత్యంత కీలకం. కాబట్టి, ప్రయాణీకుల భద్రతను పెంచే పనుల కోసం ఎక్కువ మొత్తాన్ని వెచ్చించారు.

# ప్రజావాణికి 95 ఫిర్యాదులు

మెదక్, జనవరి 29: (నేటినిజం ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత నిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా , అదనపు కలెక్టర్లు రమేష్ ,వెంకటేశ్వర్లు, డి ఆర్ ఓ పద్మశ్రీ లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ( 95 ) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలుతీసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# జగనన్నంటే ద్వేషం లేదు - ఈ జగన్ ఆ జగనన్న కాదు-షర్మిల



అమరావతి, జనవరి 29:ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు జరగాలి, ప్రత్యేక హోదా ఇవ్వాలి, పోలవరం కావాలి, పిల్లలకు ఉద్యోగాలు రావాలి, కడపకు ఉక్కు ప్యాక్టరీ రావాలి, అప్పటి వరకూ వైఎస్ రాజశేఖరరెడ్డి బిడ్డ తాను పుట్టిన గడ్డను వీడదు,మడమ తిప్పను, పోరాటం ఆపను, నా రక్తం వైఎస్ రాజశేఖరరెడి రక్తం, నా పేరు వైఎస్ షర్మిల రెడ్డి, పులి కడుపున పులే పుడుతుంది, ఎంతగీ పెట్టిన నా పేరు వైఎస్ షర్మిల రెడ్డే , ఏం పీక్కుంటారో పీక్కోండి. ఖబడ్దార్, నాకు భయం లేదు”, అని ఏపీ కాంగ్రెస్ పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు. కడప పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో సోమవారం కడప, అన్నమయ్య జిల్లాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా షర్మిలా రెడ్డి మాట్లాడుతూ, ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి, మన జాతకాలు మారాలి, భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవాలి. లేక పోతే మరో ఐదేళ్లు తిప్పలు తప్పవు, బీజేపీతో ఆంధ్రుల బానిసత్వం పోవాలి, కాంగ్రెస్ పార్టీ రావాలి, అప్పుడే ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్యాక్టరీ, రైతులకు రుణమాఫీ వస్తాయి, అని షర్మిలా రెడ్డి వివరించారు. ఇక కాంగ్రెస్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కాదు, సైన్యంలా పని చేయాలి, కడపలో కాంగ్రెస్ పరిస్థితి తెలుసు, ఎందుకంటే ఇది జగన్ మోహన్ రెడ్డి జిల్లా, కాంగ్రెస్ పై వ్యతిరేక ఉంటుంది, నాకు జగనన్నపై ద్వేషం లేదు, ఆయన పాత జగనన్న కాదు, సీఎం తరువాత జగనన్న మారిపోయాడు, ఈ జగనన్న ఆ జగన్న కాదు అని షర్మిలా రెడ్డి ఉద్వేగంగా వివరించారు.

జగనన్న కోసం, వైసీపీ కోసం 3200 కిలోమీటర్లు కేవలం ఒక్క మహిళగా పాదయాత్ర చేశాను. కానీ ఈ వైసీపీ కేడర్ కు కనీసం కృతజ్ఞత లేదు, రోజుకో జోకర్ను వస్తున్నాడు, ఉచ్చం నీచం లేకుండా, సిగ్గు శరం లేకుండా వ్యక్తిగత ఆరోపణలతో ఈ జోకర్లు రెచ్చిపోతున్నారు, ఆడపిల్లని ఇంగితం లేకుండా నా వ్యక్తి జీవితాలపై చెలరేగిపోతున్నారు, అయినా నేను భయపడను, అని షర్మిలారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిలను సీఎం చేయాలని, జగన్ ను జైలులో పెట్టాలని తన భర్త అనిల్ అప్పటి మంత్రి ప్రణబ్ ముఖర్జీని కోరారని ఓ జోకర్ సోషల్ మీడియాలో చెప్పాడని, కానీ ప్రణబ్ ముఖర్జీని తన వదిన భారతీరెడ్డి సహా తన భర్త కలిశారని, ప్రణబ్ను తన భర్త ఏం కోరాడో వదినమ్మ భారతీరెడ్డి సాక్ష్యం చెప్పాలని షర్మిలా రెడ్డి డిమాండు చేశారు.

# వ్యవసాయ రంగంలో స్వచ్ఛంద కార్బన్ మార్కెట్ కోసం ఫ్రేమ్‌వర్క్ ప్రారంభం మరియు అగ్రోఫారెస్ట్రీ నర్సరీల అక్రిడిటేషన్ ప్రోటోకాల్

న్యూఢిల్లీ, జనవరి 29:కేంద్ర వ్యవసాయం ఉ రైతుల సంక్షేమం మరియు గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా ఈరోజు ఢిల్లీలో వ్యవసాయ రంగంలో స్వచ్ఛంద కార్బన్ మార్కెట్ కోసం ఫ్రేమ్‌వర్క్ మరియు అగ్రోఫారెస్ట్రీ నర్సరీల అక్రిడిటేషన్ ప్రోటోకాల్‌ను ప్రారంభించారు. సెక్రటరీ శ్రీ మనోజ్ అహుజా, ఆంఖీఇ సెక్రటరీ మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఎఅంఖీ) డైరెక్టర్ జనరల్ డాక్టర్. హిమాన్షు పాఠక్, కేంద్ర మరియు రాష్ట్ర మంత్రిత్వ శాఖలు మరియు వ్యవసాయానికి సంబంధించిన వివిధ సంస్థల సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, పలువురు వాటాదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం వాస్తవంగా.

శ్రీ ముండా తన ప్రసంగంలో, చిన్న మరియు మధ్యస్థ రైతులను కార్బన్ క్రెడిట్ ప్రయోజనాలను పొందేలా ప్రోత్సహించే ఉద్దేశ్యంతో దేశంలోని వ్యవసాయ రంగంలో స్వచ్ఛంద కార్బన్ మార్కెట్ (ఎఅఓ)ని ప్రోత్సహించడానికి వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ఒక ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేసిందని చెప్పారు. కార్బన్ మార్కెట్‌ను రైతులకు పరిచయం చేయడం వల్ల వారికి ప్రయోజనం చేకూరడమే కాకుండా పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను అవలంబించడం వేగవం తం అవుతుంది. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కార్బన్ మార్కెట్‌ను ప్రోత్సహి ంచేందుకు కేంద్రం మరియు రాష్ట్రాల సంబంధిత మంత్రిత్వ శాఖలు మరియు ఇతర సంబంధిత సంస్థల నుండి పూర్తి సహకారం అందించాలని ఆయన అభ్యర్థించారు. ఈ దిశగా దక్షిణాది ప్రాంతాల రైతుల సహకా రంతో, వారికి అనుకూలమైన రీతిలో, పరిష్కారంతో పాటుగా కృషి చేయాలని అన్నారు; దీని ప్రయోజనాలను రైతులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని మేము కోరుకునే మొదటి అడుగు ఇది. గ్లోబల్ వార్మింగ్ వంటి గ్లోబల్ సవాళ్లు మనందరి ముందు ఉన్నాయి; కాబట్టి మనం జాగ్రత్తగా ము ందుకు సాగాలి. ఈ దిశగా ఐసీఏఆర్ క్రియాశీలక పాత్ర పోషించాలని, సరైన పద్ధతిలో మంచి పనులు చేయాలని కోరారు.దేశంలోని వ్యవసాయ రంగం కోట్లాది ప్రజల ఆర్థిక వ్యవస్థకు మరియు జీవనోపాధికి ముఖ్యమైన సహకారం అందిస్తోందని శ్రీ ముండా అన్నారు. దేశంలోని శ్రామిక శక్తిలో 54.6% మంది వ్యవసాయం మరియు అనుబంధ రంగాల కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారు. జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 18.6% కాగా, దేశంలోని మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో విత్తిన విస్తీర్ణం 139.3 మిలియన్ హెక్టార్లు. ఈ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, సుస్థిర అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. దేశంలో అగ్రోఫారెస్ట్రీని ప్రోత్సహించడానికి పెద్ద ఎత్తున మొక్కలు నాటే పదార్థాలను ఉత్పత్తి చేయడానికి మరియు ధృవీకరించడానికి అగ్రోఫారెస్ట్రీ నర్సరీల అక్రిడిటేషన్ ప్రోటోకాల్ సంస్థాగత ఏర్పాట్లను బలోపేతం చేస్తుందని శ్రీ ముండా చెప్పారు. నాణ్యమైన మొక్కల పెంపకం మెటీరియల్ నిశ్చయమైన రాబడిని అందించడానికి మరియు నేషనల్ అగ్రోఫారెస్ట్రీ పాలసీ యొక్క లక్ష్యాలు మరియు లక్ష్యాలను సాధించడానికి వీలుగా అన్ని వాటాదారులను దీనిని స్వీకరించాలని ఆయన కోరారు. సహజ వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ రంగం అభివృద్ధి మరియు వాతావరణ మార్పుల పట్ల మన ప్రధాన మంత్రి శ్రీ మోదీ చాలా సున్నితంగా ఉన్నారని, ఆయన నాయకత్వంలో సమస్యల పరిష్కారానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని శ్రీ ముండా అన్నారు.

# టిటిడి రూ.5141 కోట్ల వార్షిక బడ్జెట్ కు పాలక మండలి ఆమోద ముద్ర



తిరుపతి, జనవరి 29:ధర్మ ప్రచారంలో భాగంగా బంగారు డాల్లర్లు తరహాలో శ్రీవారి పాదాల చెంత ఉంచిన మంగళ సూత్రాలను భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి . మహిళలు కోసం మంగళసూత్రాలను, లక్ష్మీకాసులను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.. లాభాపేక్ష లేకుండా మంగళసూత్రాలు, లక్ష్మీకాసులు విక్రయిస్తామని చెప్పారు.. హైందవస్త్రీలకు ఈ మంగళసూత్రాలు, లక్ష్మీకాసులు ఒక అమూల్యమైన కానుక అని చెప్పారు. టిటిడి పాలకమండలి సమావేశం నేడు ఆయన అధ్యక్షతన నిర్వహించారు.. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు తెలిపారు. 5141 కోట్ల రూపాయల అంచనాతో 2024-25 టీటీడీ వార్షిక బడ్జెట్ కి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.

టీటీడీ పోటు విభాగంలోని 70 మంది ఉద్యోగులుకు స్కిల్డ్ లేబర్ గా గుర్తిస్తూ 15 వేల రూపాయలు జీతాలు పెంచుతున్నట్లు ప్రకటించారు.. టీటీడీ ఆధ్వర్యంలోని 6 వేద పాఠశాలలో 51 మంది అధ్యాపకుల జీతాలను 35 వేల నుంచి 54 వేలకు పెంచుతున్నట్లు చెప్పారు..

ఇక, టీటీడీ ఆధ్వర్యంలోని 26 ఆలయాలు.. టీటీడీ పరిధిలోకి తీసుకున్న 34 ఆలయాలలో భక్తులు సౌకర్యార్థం ఉద్యోగుల నియామకానికి ప్రభుత్వ అనుమతికి విజ్ఞప్తి చేసింది. అలాగే, 30 కోట్ల వ్యయంతో గోగర్భం నుంచి ఆకాశగంగ వరకు నాలుగు వరుసలు నిర్మాణం చేసేందుకు అనుమతిచ్చింది. నారాయణవనంలో వీర భద్రస్వామి ఆలయం అభివృద్ధికి 6.9 కోట్ల రూపాయలు కేటాయింపుతో పాటు స్విమ్స్ అభివృద్ధి పనులుకు 148 కోట్లు కేటాయించింది. 2.5 కోట్ల రూపాయలతో సప్తగిరి అతిధి గృహాలు అభివృద్ధి పనులకు కేటాయించినట్లు టీటీడీ పేర్కొంది. ఎస్ఎంసీ, ఎస్వీస్ కాటేజీల అభివృద్ధి పనులకు 10 కోట్ల రూపాయలు కేటాయించింది. అయితే, వాటర్ వర్క్స్ తో పాటు అన్నప్రసాదం, టీటీడీ స్టోర్స్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాల పెంపు చేశారు.

అలాగే వేదపాఠశాలలో ఉద్యోగుల జీతాలు పెంచుతున్నట్లు టీటీడీ తెలిపింది. వేద పండితుల పెన్షన్ 10 వేల నుంచి 12 వేలకు పెంపు చేశారు.. టీటీడీ ఆధ్వర్యంలోని ఆలయాలలో విధులు నిర్వర్తిస్తున్న అర్చకుల జీతాలు పెంపుతో పాటు 56 వేదపారయణదారులు పోస్టులు నియామకంకు నిర్ణయం తీసుకుంది. టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాల కేటాయింపుకు సహకరించిన సీఎం జగన్ కి కృతజ్ఞతలు తెలుపుతు టీటీడీ తీర్మానం చేసింది. ఇక, ఫిబ్రవరి 3 నుంచి 5వ తేది వరకు ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు 57 మంది మఠాధిపతులు, పీఠాధిపతులు సదస్సుకు హాజరుకానున్నారు.. ధార్మిక ప్రచారంలో భాగంగా వారి సూచనలు, సలహాలను టీటీడీ తూచా తప్పకూండా అమలు చేస్తామన్నారు.

# లంచంతో ఏసీబీకి పట్టుబడ్డ హెడ్ కానిస్టేబుల్..

ఖమ్మం, జజనవరి 29:(నేటనిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ లో లంచం తీసుకుంటూ హెడ్ కానిస్టేబుల్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు రూ. 50వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయారు. కుటుంబ ఆస్తుల వివాదంలో 41 సీఆర్పీసీ కింద నోటీసులు ఇవ్వటానికి రైటర్ కోటేశ్వరరావు లంచం డిమాండ్ చేశారు. రూ. 50వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



# మన పిల్లలలో స్థితిస్థాపకతను పెంపొందించడం మరియు ఒత్తిడిని ఎదుర్కోవడంలో వారికి సహాయపడటం చాలా ముఖ్యం

న్యూఢిల్లీ, జనవరి 29:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో పరీక్ష పే చార్చా (ఖఖఅ) 7వ ఎడిషన్ సందర్భంగా సంభాషించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను కూడా ఆయన తిలకించారు. ఖఖఅ అనేది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన ప్రయత్నాల ద్వారా ప్రతి బిడ్డ యొక్క ప్రత్యేక వ్యక్తిత్వాన్ని జరుపుకునే, ప్రోత్సహించే మరియు పూర్తిగా వ్యక్తీకరించడానికి అనుమతించే వాతావరణాన్ని పెంపొందించడానికి నడిపించే ఉద్యమం.

విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి, విద్యార్థులు వివిధ ఆకృతులలో నూతన జాతీయ విద్యా విధానం వంటి ఆకాంక్షలు మరియు భావనలను వ్యక్తం చేసిన ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన సృష్టిలను ప్రస్తావించారు. వివిధ అంశాల గురించి కొత్త తరాలు ఏమనుకుంటున్నారో, ఈ సమస్యలకు ఎలాంటి పరిష్కారాలు ఉన్నాయో ఈ ప్రదర్శనలు ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు.

తన ఇంటరాక్షన్‌ను ప్రారంభించి, ప్రధాన మంత్రి వేదిక యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు, అనగా భారత్ మండపం మరియు ప్రపంచంలోని ప్రధాన నాయకులందరూ సమావేశమై ప్రపంచ భవిష్యత్తు గురించి చర్చించిన జి20 శిఖరాగ్ర సమావేశం గురించి వారికి చెప్పారు.

ఒమన్‌లోని ఒక ప్రైవేట్ సిబిఎస్‌సి పాఠశాల నుండి డానియా షాబు మరియు గవర్నమెంట్ నుండి ఎం.డి. అర్ష్, ఢిల్లీలోని సర్వోదయ బాల విద్యాలయ, బురారీ విద్యార్థులపై అదనపు ఒత్తిడికి దోహదపడే సాంస్కృతిక మరియు సామాజిక అంచనాల వంటి బాహ్య కారకాలను పరిష్కరించే సమస్యను లేవనెత్తింది. 7వ ఎడిషన్ అయినప్పటికీ, ఖఖఅలో సాంస్కృతిక మరియు సామాజిక అంచనాలకు సంబంధించిన ప్రశ్నలు ఎప్పుడూ వస్తూనే ఉన్నాయని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. అతను విద్యార్థులపై బాహ్య కారకాల నుండి అదనపు ఒత్తిడి ప్రభావాన్ని తగ్గించడంలో ఉపాధ్యాయుల పాత్రను హైలైట్ చేశాడు మరియు తల్లిదండ్రులు దీనిని ఎప్పటికప్పుడు అనుభవిస్తున్నారని కూడా ఎత్తి చూపారు. ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని, జీవితంలో ఒక భాగమని అందుకు సిద్ధపడాలని సూచించారు. విపరీతమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు మనస్సు ఇప్పటికే సిద్ధమవుతున్న చోట ఒక విపరీతమైన వాతావరణ పరిస్థితుల నుంచి మరోదానికి ప్రయాణించడాన్ని ఉదాహరణగా చూపడం ద్వారా విద్యార్థులు తమను తాము మానసికంగా సిద్ధం చేసుకోవాలని ప్రధాన మంత్రి కోరారు. ఒత్తిడి స్థాయిలను బేరీజు వేసుకుని విద్యార్థుల సామర్థ్యానికి ఆటంకం కలగకుండా క్రమంగా పెంచుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. క్రమబద్ధమైన సిద్ధాంతాన్ని అమలు చేయడం కంటే ప్రక్రియను అభివృద్ధి చేస్తూ బాహ్య ఒత్తిడి సమస్యను సమిష్టిగా పరిష్కరించాలని శ్రీ మోదీ విద్యార్థులు, కుటుంబాలు మరియు ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల కుటుంబాలు ప్రతి ఒక్కరికి పని చేసే వివిధ మార్గాల గురించి చర్చించాలని కూడా ఆయన సూచించారు.

### తోటివారి ఒత్తిడి మరియు స్నేహితుల మధ్య పోటీ

అండమాన్ ఉ నికోబార్ దీవులలోని ప్రభుత్వ ప్రదర్శన మల్టీపర్పస్ స్కూల్ నుండి భాగ్య లక్ష్మి, గుజరాత్‌లోని జెఎన్‌వి పంచమహల్ నుండి ద్రష్టి చౌహాన్ మరియు కేరళలోని కాలికట్‌లోని కేంద్రీయ విద్యాలయ నుండి స్వాతి దిలీప్ లేవనెత్తిన తోటివారి ఒత్తిడి మరియు స్నేహితుల మధ్య పోటీ సమస్యను ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి దీని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పోటీ అయితే, పోటీ ఆరోగ్యకరమైనదిగా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. కుటుంబ పరిస్థితులలో తరచుగా అనారోగ్యకరమైన పోటీ బీజాలు నాటడం వల్ల తోబుట్టువుల మధ్య విపరీతమైన పోటీ ఏర్పడుతుందని ఆయన సూచించారు. పిల్లల మధ్య పోలికలకు దూరంగా ఉండాలని ప్రధాని మోదీ తల్లిదండ్రులను కోరారు. పిల్లలు ఆరోగ్యంగా పోటీ పడుతూ ఒకరికొకరు సాయపడేందుకు ప్రాధాన్యతనిచ్చే వీడియోకు ప్రధాని ఒక ఉదాహరణ ఇచ్చారు. పరీక్షల్లో బాగా రాణించడం అనేది జీరో-సమ్ గేమ్ కాదని, స్నేహితుడి మంచి పనితీరు ఫీల్డ్‌ను బాగా చేయడానికి పరిమితం చేయదని అతను చెప్పాడు. ఈ ధోరణి, స్ఫూర్తిదాయకమైన కంపెనీగా ఉండని వారితో స్నేహం చేసే ధోరణికి దారితీస్తుందని ప్రధాని అన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర పిల్లలతో పోల్చవద్దని కోరారు. తమ పిల్లలు సాధించిన విజయాలను వారి విజిటింగ్ కార్డ్‌గా చేసుకోవద్దని కూడా ఆయన కోరారు. విద్యార్థులు తమ స్నేహితుల విజయాన్ని చూసి ఆనందించాలని ప్రధాని మోదీ కోరారు." స్నేహం అనేది లావాదేవీల భావోద్వేగం కాదు' అని ప్రధాన మంత్రి అన్నారు.

### విద్యార్థులను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుల పాత్ర

విద్యార్థులను ప్రేరేపించడంలో ఉపాధ్యాయుల పాత్రపై వెలుగునిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని ఉప్పరపల్లి జడ్పి హైస్కూల్‌కు చెందిన సంగీత ఉపాధ్యాయుడు శ్రీ కొండకంచి సంపతరావు మరియు అస్సాం శివసాగర్ ఉపాధ్యాయుడు బంటి మేడి అడిగిన ప్రశ్నలకు ప్రధాన మంత్రి సమాధానమిచ్చారు. ఒక తరగతికి మాత్రమే కాకుండా మొత్తం పాఠశాలకు చెందిన విద్యార్థుల ఒత్తిడిని తగ్గించే సామర్థ్యం సంగీతానికి ఉందని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. విద్యార్థి-ఉపాధ్యాయ సంఘాన్ని తరగతి మొదటి రోజు నుండి పరీక్ష సమయం వరకు క్రమంగా విస్తరించాలని శ్రీ మోదీ ఉద్ఘాటించారు మరియు ఇది పరీక్షల సమయంలో ఒత్తిడిని పూర్తిగా తొలగిస్తుందని చెప్పారు. బోధించే సబ్జెక్టుల ఆధారంగా విద్యార్థులతో సహవాసం చేయకుండా ఉపాధ్యాయులకు మరింత చేరువ కావాలని ఆయన కోరారు. వారి రోగులతో వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉన్న వైద్యుల ఉదాహరణను ఇస్తూ, అటువంటి బంధం సగం నివారణగా పనిచేస్తుందని ప్రధాని అన్నారు. కుటుంబాలతో వ్యక్తిగత అనుబంధాన్ని పెంపొందిం చుకోవాలని మరియు వారి ముందు సాధించిన విజయాలకు విద్యార్థులను అభినందించాలని కూడా ఆయన సూచించారు. "ఉపాధ్యాయులు ఉద్యోగ పాత్రలో లేరు, కానీ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యతను వారు భుజాలకెత్తుకుంటారు" అని ప్రధాని మోదీ అన్నారు.

పశ్చిమ త్రిపురలోని ప్రణవంద బిద్య మందిర్‌కు చెందిన అద్రిత చక్రవర్తి, ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లోని జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థి షేక్ తైఫుర్ రెహ్మాన్, ఒడిశాలోని కటక్‌లోని ఆదర్శ విద్యాలయ విద్యార్థులు రాజ్యలక్ష్మి ఆచార్య పరీక్షల ఒత్తిడిని ఎదుర్కోవడం గురించి ప్రధానిని కోరారు. తల్లిదండ్రుల మితిమీరిన ఉత్సాహం లేదా విద్యార్థుల చిత్తశుద్ధి వల్ల తప్పులు జరగకుండా ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. కొత్త బట్టలు, ఆచారాలు లేదా స్టేషనరీలతో పరీక్ష రోజును అతిగా హైప్ చేయవద్దని ఆయన తల్లిదండ్రులను కోరారు. చివరి క్షణం వరకు సన్నద్ధం కావద్దని, రిలాక్స్డ్ మైండ్‌సెట్‌తో పరీక్షలకు చేరుకోవాలని మరియు అవాంఛిత ఉద్రిక్తతకు దారితీసే బాహ్య విధ్వంసం నుండి దూరంగా ఉండాలని ఆయన విద్యార్థులను కోరారు. ఆఖరి క్షణంలో భయాందోళనలకు గురికాకుండా ఉండేందుకు ప్రశ్నపత్రాన్ని చదవాలని, సమయ కేటాయింపుతో ప్రణాళిక రూపొందించుకోవాలని ప్రధాని వారికి సూచించారు. ఇప్పటికీ చాలా వరకు పరీక్షలు రాస్తున్నారని, కంప్యూటర్లు, ఫోన్ల వల్ల రాసే అలవాటు తగ్గుతోందని విద్యార్థులకు ప్రధాని గుర్తు చేశారు. రాయడం అలవాటు చేసుకోవాలని కోరారు. వారి పఠనం/చదువు సమయంలో 50 శాతం రాయడానికి కేటాయించాలని కోరారు. మీరు ఏదైనా వ్రాసినప్పుడు మాత్రమే మీరు నిజంగా అర్థం చేసుకుంటారని ఆయన అన్నారు. మిగతా విద్యార్థుల వేగాన్ని చూసి భయపడవద్దని కోరారు.

### ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం

పరీక్షల తయారీ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం మధ్య సమతుల్యతను సాధించాలనే సమస్యను లేవనెత్తుతూ, రాజస్థాన్‌కు చెందిన సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థి ధీరజ్ సుభాష్, కార్గిల్, లడఖ్‌లోని ఖఓాఊఖీఏ కేంద్రీయ విద్యాలయ విద్యార్థి నజ్మా ఖాతూన్ మరియు అభిషేక్ కుమార్ తివారీ మరియు ఉపాధ్యాయుడు అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రభుత్వ హయ్యర్ సెకండరీ టోబి లాహ్మే వ్యాయామంతో పాటు చదువుల నిర్వహణ గురించి ప్రధానిని అడిగారు. శారీరక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని వివరించేందుకు మొబైల్ ఫోన్‌లను రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రధాని ప్రస్తావించారు. సమతుల్య జీవనశైలిని కొనసాగించాలని మరియు అన్నింటికీ మించి దూరంగా ఉండాలని ఆయన కోరారు. "ఆరోగ్యకరమైన మనస్సు కోసం ఆరోగ్యకరమైన శరీరం కీలకం" అని ప్రధాని మోదీ అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని రొటీన్లు అవసరమని, సూర్యకాంతిలో సమయాన్ని గడపడం, క్రమబద్ధమైన మరియు పూర్తి నిద్రను పొందడం గురించి అడిగాడు. ఆధునిక ఆరోగ్య శాస్త్రం చాలా ముఖ్యమైనదిగా భావించే స్క్రీన్ టైమ్ వంటి అలవాట్లు అవసరమైన నిద్రలోకి తింటాయని ఆయన సూచించారు. తన వ్యక్తిగత జీవితంలో కూడా తాను పడుకున్న 30 సెకన్లలోపు గాఢనిద్రలోకి వెళ్లే విధానాన్ని కొనసాగించానని ప్రధాని అన్నారు. "మేల్కొని ఉన్నప్పుడు పూర్తిగా మేల్కొలపండి మరియు నిద్రలో ఉన్నప్పుడు మంచి నిద్ర, సమతుల్యతను సాధించవచ్చు" అని అతను చెప్పాడు. పోషకాహారం గురించి ప్రస్తావిస్తూ, ప్రధాని మోదీ సమతుల్య ఆహారాన్ని నొక్కి చెప్పారు. అతను ఫిట్‌నెస్ కోసం క్రమం తప్పకుండా వ్యాయామం మరియు శారీరక శ్రమల ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు.

# ఫేక్ పాస్‌పోర్టులు.. నకిలీ వీసాలు! కోరుట్లలో గల్ఫ్ ఏజెంట్ల దందా!

కరీంనగర్, జనవరి 29:జగిత్యాల జిల్లా కోరుట్లలో నకిలీ పాస్‌పోర్ట్ దందా వెలుగులోకి వచ్చింది. ఏజెంట్ల ఇంట్లో.. సీఐడీ అధికారులు సోదాలు నిర్వహించి అరెస్టు చెయ్యటంతో ఈ దందా అసలు విషయం వెల్లడయ్యింది. విచారణలో భాగంగా.. నకిలీ పాస్‌పోర్టులు, హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ పాస్‌పోర్ట్ దందా మరువక ముందే మెట్?పల్లిలోని ఓ గల్ఫ్ ఏజెంట్.. జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకి చెందిన వారికి నకిలీ వీసాలు ఇవ్వడం స్థానికంగా కలకలం రేపింది. ఇదివరకు వచ్చిన వీసాలో ఫొటోలు, పేర్లు మార్చి.. నకిలీ వీసాలను తయారు చేసినట్లు సమాచారం. సుమారు 60 మందికి ఇవి అందించినట్లు పోలీసులు చెబుతున్నారు. వీసాలు పొందిన చాలామంది వ్యక్తులు.. ఎయిర్ పోర్ట్ వరకూ వెళ్లాక నకిలీ వీసాలని తేలటంతో లబోదిబోమంటున్నారు. నకిలీ వీసాలు పొందిన చాలా మంది బాధితులు మెట్?పల్లిలోని గల్ఫ్ ఏజెంట్ ఇంటి ముందు ఆందోళనకి దిగారు.

### ప్రతి గ్రామంలో ఇద్దరు ముగ్గురు..

లైసెన్స్ లేని గల్ఫ్ ఏజెంట్ల విషయంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నా.. ఎవరూ పెద్దగా భయపడడం లేదు. జగిత్యాల జిల్లాలో గల్ఫ్‌కి వలసబాట పట్టినవారు లక్షకి పైనే ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో 30 వరకూ గల్ఫ్ ఏజెంట్ల సంస్థలు లైసెన్స్ కలిగి ఉన్నాయి. ప్రతి గ్రామంలో ఇద్దరూ ముగ్గురు వరకూ.. గల్ఫ్ దందాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు కూడా ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కేసులు నమోదు చేసి, ఆ తర్వాత పట్టించుకోవడం మానేస్తున్నారు. గల్ఫ్ ఏజెంట్లపై నామమాత్రంగా చర్యలు ఉండంతో నకిలీ పాస్‌పోర్ట్, నకిలీ వీసాలు దందా ఏళ్ల తరబడి జరుగుతోంది. దీంతో వీరి మాయలో పడి చాలామంది అమాయకులు మోసపోతున్నారు.

# హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట

## -మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కొత్తగూడెం జనవరి 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేటను హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమలో రూ.30 కోట్లతో బయోవిద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీంతో సంస్థపై కరెంటు భారం తగ్గుతుందని చెప్పారు. అశ్వారావుపేటలోని పామాయిల్ పరిశ్రమను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యుత్ ప్లాంటు నిర్మాణాన్ని మే నెలలోపు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పామాయిల్‌లో అంతర పంటల సాగుతో రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ ప్రాంతం కొబ్బరి, జాజి, మిరియాలు, వక్క తదితర పంటలకు చాలా అనువుగా ఉందని, ప్రభుత్వం నుంచి రైతులకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో హార్టికల్చర్ కోర్సులు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై త్వరలోనే వీసీతో చర్చిస్తానని తెలిపారు



# ఎస్సి,ఎస్టి,ఓబిసి రిజర్వ్ స్థానాలను అగ్రవర్ణాలకు కేటాయింపు రాజ్యాంగ వ్యతిరేకం

## -యుజిసి ని తక్షణమే రద్దు చేయాలని

## - జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్

హైదరాబాద్ జనవరి 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ఉన్నత విద్యా సంస్థలలో ఎస్సి,ఎస్టి,ఓబిసి లకు రిజర్వ్ చేయబడిన ఖాళీలను అగ్రవర్ణ అభ్యర్థులతో నింపవచ్చునంటూ.. యుజిసి ఆదేశాలు రాజ్యాంగ వ్యతిరేక చర్య అని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ అన్నారు.మోడి ప్రభుత్వం దీన్ని వెంటనే ఉపసంహరించుకోవావలని తట్టే మహేష్ డిమాండ్ చేశారు .కులదురహంకార జఉఅని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు.మా న్యాయమైన హక్కులపై అగ్రవర్ణ కబ్జా ఇంకెన్నాళ్లు కొనసాగిస్తారని ప్రశ్నించారు.మూలవాసీ మెజారిటీ వర్గాలపై మనువాద జులుం కొనసాగడానికి వీలులేదన్నారు.

# జనసేనాని భేరీ! అనకాపల్లిలో 4న శంఖారావం

అమరావతి, జనవరి 29:ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ యుద్ధ భేరీ మోగించనున్నారు. ఎన్నికల ప్రచారానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 4న అనకాపల్లిలో జరిగే భారీ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ శంఖారావం పూరిస్తారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పార్టీలన్నీ ప్రచార రంగాన్ని సిద్ధం చేసుకున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. అధికార వైసీపీ అన్ని సీట్లల్లో ఒంటరిగా పోటీ చేస్తోంది. ఇక 175 స్థానాల్లో ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. అయితే, ఇంకా ఈ రెండు పార్టీల మధ్య సీట్ల లెక్క తేలలేదు. చెరో రెండు సీట్లను ప్రకటించుకున్నాయి. టీడీపీ పొత్తు ధర్మం పాటించలేదని పవన్ కళ్యాణ్ మండిపడుతూ రెండు సీట్లను ప్రకటించినా.. పొత్తును కొనసాగిస్తామని స్పష్టం చేశారు..

ప్రచార రంగంలోకి జనసేనాధిపతి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నారు. ఫిబ్రవరి నాలుగో తేదిఅనకాపల్లిలో భారీ బహిరంగ సభ నిర్వహణకు ప్లాన్లు జరుగుతున్నాయి. ఇక ఆయన అనకాపల్లి నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముందుగా ఆయన ఆరోజు నూకాలమ్మ తల్లి ని దర్శించుకోనున్నారు. నూకాలమ్మ తల్లి దీవెనలతో ఆయన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. అదే సభలో కొణతాల రామకృష్ణ జనసేన పార్టీలో చేరబోతున్నారు.

# ఆర్మీ హాస్పిటల్ , ఢిల్లీ కాంట్‌లో జరిగిన కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లోని 10వ బ్యాచ్ బిఎస్‌సి (హెచ్) నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే వేడుక.

న్యూఢిల్లీ, జనవరి 29:కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లోని బాఇ (ఉ) నర్సింగ్ విద్యార్థుల పదవ బ్యాచ్ మొదటి సంవత్సరం దీపం వెలిగించే వేడుక 29 జనవరి 2024న ఢిల్లీ కాంట్ ఆర్మీ హాస్పిటల్ (ఖీడఖీ)లోని ఆయురి విజ్ఞాన్ ఆడిటోరియంలో జరిగింది. ఈ వేడుకలో 30 మంది నర్సింగ్ క్యాడెట్లు తమ వృత్తిపరమైన ప్రయాణాన్ని భక్తి మరియు అంకితభావంతో ప్రారంభించడానికి యూనిఫాం ధరించారు.కమాండెంట్, ఆర్మీ హాస్పిటల్ (ఖీడఖీ) లెఫ్టినెంట్ జనరల్ అజిత్ నీలకంఠన్, ముఖ్య అతిథిగా మరియు ంటటశ్రీ ఆఉఓఔ మేజర్ జనరల్ ఇగ్నేషియస్ డెలోస్ ఫ్లోరా వేడుకకు గౌరవ అతిథిగా హాజరయ్యారు.

లెఫ్టినెంట్ జనరల్ నీలకంఠన్ మరియు ఇతర ప్రముఖులు జ్యోతి వెలిగించడంతో వేడుక ప్రారంభమైంది. జ్ఞానం యొక్క జ్యోతిని మేజర్ జనరల్ ఇగ్నేషియస్ డెలోస్ ఫ్లోరా కల్నల్ డెచెన్ చోడాన్‌కు వ్యాపింపజేశారు, అతను దానిని విద్యార్థులకు అందించాడు. ఇది 30 మంది అనుభవం లేని నర్సింగ్ విద్యార్థులకు ఉపాధ్యాయుల నుండి జ్ఞానాన్ని బదిలీ చేయడాన్ని సూచిస్తుంది. మేజర్ జనరల్ షీనా ఖఅ, ప్రిన్సిపల్ మేట్రాన్, ఒఊ (ఖీడఖీ) ఉన్నతమైన వృత్తికి కట్టుబడిన విద్యార్థులకు నర్సుల ప్రతిజ్ఞ చేయించారు.

కమాండెంట్, ఆర్మీ హాస్పిటల్ 2022-2023 విద్యా సంవత్సరానికి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రదానం చేసింది.

ముస్కాన్ శర్మ మూడవ సంవత్సరం నర్సింగ్‌లో మొదటి స్థానంలో నిలిచినందుకు పుష్పనరంజన్ రజత పతకాన్ని అందుకున్నారు. మొదటి సంవత్సరం ఊర్మిళ మరియు కల్పనా వర్మ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలలో మొదటి మరియు రెండవ ర్యాంక్ సాధించినందుకు పుస్తక బహుమతి మరియు మెరిట్ సర్టిఫికేట్ అందుకున్నారు. అతను విద్యార్థులను అభినందించాడు మరియు ప్రతి మిలిటరీ నర్సింగ్ అధికారి వారి అత్యంత నిబద్ధతతో నిర్దేశించిన వృత్తిపరమైన ప్రమాణాలు మరియు నైతికతను నిలబెట్టేలా వారిని ప్రేరేపించాడు.

# సీసీఐ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షునిగా మామిడి భీమిరెడ్డి



హైదరాబాద్ జనవరి 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జాతీయ వినియోగదారుల సమన్వయ సమాఖ్య (సీసీఐ) తెలంగాణ రాష్ట్రము నకు వర్కింగ్ కమిటీ అధ్యక్షునిగా మామిడి భీమిరెడ్డి నియమితులైనారు.మాసబ్ ట్యాంక్ వద్దగల రెడ్ క్రాస్ భవనములో జాతీయ వినియోగదారుల సమన్వయ సమాఖ్య సీసీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ వినియోగదారుల సమన్వయ సమాఖ్య జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈసమావేశమునకు హాజరైన సభ్యులు తీసుకున్న పక్కా అభిప్రాయ తీర్మానం మేరకు ప్రీతి పాండ్యన్ గారిని నియమించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ సభ్యత్వము పొందిన వారికి మరియు రెడ్ క్రాస్ సంస్థ సీసీఐ సమన్వయముగా 29, 30 తేదీలలో వివిధ చట్టాలపై కల్తీలు కనుగొనుట మరియు నష్టం జరిగిన వినియోగదారుడు ఎక్కడ ఫిర్యాదు చేయాలి, నష్టపరిహారం ఏ విధంగా పొందాలి అనే అంశాలపై సుమారు 100 మంది శిక్షణ పొంది గ్రామీణ వినియోగదారులను వీరు చైతన్యము కలగజేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో వినియోగదారుల సంఘాల నాయకులు హాజరై వారి అభిప్రాయంలు తెలిపారు.సమావేశంలో జాతీయ సీసీఐ ఉపాధ్యక్షుడు డాక్టర్ చదలవాడ హరిబాబు, తమిళనాడు నుండి సీసీఐ సీనియర్ జనరల్ సెక్రటరీ సెల్వరాజ్, సిసిఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ నాగరాజు, సీసీఐ సీనియర్ జాయింట్ సెక్రటరీ శివపార్వతి, క్యాట్కో చైర్మన్ శంకర్ లాల్ చౌరాసియా, జాయింట్ సెక్రటరీ విశ్వనాథర రాజు, సిసిఐ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ కొంతం వీరాస్వామి, సుజాత, నర్సింహారెడ్డి, ఐజాక్ రాజు, అరబు రాథోడ్, శిల్పారెడ్డి, సుప్రభా తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా.. ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



కామారెడ్డి, జనవరి 29:(నేటినిజం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామాన్ని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు చేతుల మీదుగా ప్రారంభించారు. జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపేందుకు తన శాయశక్తులా ప్రయత్నం చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు.

గత ప్రభుత్వంలో నియోజకవర్గం ఎంతో వెనుకబాటుకు గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమ పథకాలను పేదల దరిన చేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి, నాయకులు వందరి, అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ డిమాండ్

## - డిసిసిబి చైర్మన్ మేకల మల్లిబాబుయాదవ్ కి ఇవ్వాలి



ఖమ్మం, జజనవరి 29:(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండల కేంద్రంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ కార్యదర్శి గుదే భద్రయ్య, కొణిజర్ల మండలం యాదవ్ సంఘం కార్యదర్శి పదిమల నరేష్ లు మాట్లాడుతూ. డీసీసీబీ డైరెక్టర్ గా మల్లిబాబు యాదవ్ గత 15సంవత్సరాల నుంచి డిసిసిబి డైరెక్టర్ గా పని చేస్తున్నారని గతంలో కామేపల్లి జడ్పిటిసిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, గొర్రెల పెంపకం దారుల స్టేట్ డైరెక్టర్ గా అనుభవమున్న మల్లిబాబు యాదవ్ కి డీసీసీబీ చైర్మన్ గా అవకాశం ఇవ్వాలని ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రులను కోరడం జరిగింది. దాదాపు 30సంవత్సరాల నుండి బీసీ సంఘాలలో, యాదవ సంఘంలో, గొర్రెల పెంపకం సహకార యూనియన్ చైర్మన్ గా పనిచేసి అగ్రకుల రాజకీయాల, టిఆర్ఎస్ పార్టీ రాజకీయ కుట్రలకు 57రోజులు జైలు జీవితం గడిపిన మల్లి బాబు యాదవ్ ను దృష్టిలో పెట్టుకొని ఒక బీసీకే డీసీసీబీ ఇయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండలం అనేక గ్రామాల నుంచి వచ్చిన యాదవ కురుమ అధ్యక్షులు, కొణిజర్ల గ్రామ అధ్యక్షులు చింతల ఎల్లిబాబు, కొణిజర్ల గ్రామ కార్యదర్శి ముత్తయ్య, సాలబంజర గ్రామ అధ్యక్షులు తుప్పతి వెంకటేశ్వర్లు, కొణిజర్ల గొర్ల పెంపకదారుల సహకార సంఘం సభ్యులు బండారు కిషన్ రావు, తద్దె మహేష్, లాలాపురం అధ్యక్షులు ఇమ్మడి రామారావు, లాలాపురం చైర్ పర్సన్ కూరాకుల నర్సయ్య, కూరాకుల నాగరాజు, తుమ్మలపల్లి కార్యదర్శి చింతల లక్ష్మీ నరసింహా రావు, తదితరులున్నారు.

